అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



6

సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీతో సంకటం

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 245 ఆదివారం 21 డిసెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి



**హైదరాబాద్,డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. ద్రౌపది ముర్ము ఇప్పటికే నగరానికి రాగా.. శనివారం సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు. మధ్యాహ్న సమయంలో శంషాబాద్ విమానాశ్రయానికి ఆయన చేరుకోగా.. మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఘనస్వాగతం పలికారు. నేడు జరిగే పబ్లిక్ మిగతా2లో...

# ఇతర మతాలను కించపరిస్తే శిక్షిస్తాం



**అసెంబ్లీలో చట్టాన్ని తెస్తాం**

**అన్ని మతాలను సమానంగా గౌరవించాలి**

**మైనారిటీల సంక్షేమ పథకాలు ఎవరి భిక్షకాదు..వారి హక్కు**

**క్రిస్టియన్, ముస్లిం శ్మశానవాటికల సమస్యలు పరిష్కరిస్తాం**

**క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్,డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):**
ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి జరుపుకునే పండుగగా క్రిస్మస్.. ద్వేషించే వారికి కూడా ప్రేమించే గుణాన్ని ఏసు ప్రభువు మానవాళికి స్ఫూర్తిగా అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా డిసెంబర్ ఒక మిరాకిల్ మంత్‌గా మారిందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా మిగతా2లో...



# ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు డొాటే...




**కెసిఆర్ ఫీల్డ్‌లోకి రాకున్న అద్భుత ఫలితాలు**

**తాండూరు నియోజకవర్గ సర్పంచ్‌లతో కెటిఆర్**

**హైదరాబాద్,డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** ప్రస్తుత పంచాయితీ ఫలితాలు చూశాక, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలు చూసి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదు.. పంచాయతీ ఎన్నికల ఫలితాల విషయంలో రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో ఐదు నిమిషాలకే మాట మార్చారు అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కేసీఆర్ కాలు బయట పెట్టకపోయినా గులాబీ సైనికులు అద్భుతంగా పోరాడారు, ప్రభుత్వం భయపడే పరిస్థితి వచ్చింది అని కేటీఆర్ అన్నారు. తమకు ఉన్న హక్కులు, నిధులు, విధుల గురించి కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. రాజ్యాంగం ప్రకారం ఐదంచెల్లో ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులు సొంత ఆస్తులు, డబ్బులు కావని పేర్కొన్నారు. కమిషన్ ద్వారా జనాభా ప్రాతిపదికన నిధులు ఇస్తారని మిగతా2లో...

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

## - కేంద్రం తీరుపై మండిపడ్డ సోనియా



**న్యూఢిల్లీ,డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడంపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఈ పథకాన్ని నీరుగార్చేందుకు మోదీ ప్రభుత్వం దశాబ్దకాలంగా అనేక ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. ఇటీవల ఈ చట్టంలో ఏకపక్షంగా మార్పులు చేయడంతోపాటు దేశంలో కోట్లాదిమంది రైతులు, కార్మికులు, భూమిలేని వారి ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వం దాడి చేసిందని మండిపడ్డారు. ఈ మేరకు సోనియా మిగతా2లో...



2లో

## విశాఖలో వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ

# ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

**జాబ్ క్యాలెండర్ ఉండాల్సిందే**

**లేకుంటే యువత భవిష్యత్ దెబ్బతింటుంది**

**తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్,డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. న్యాయమైన, పారదర్శక నియామకాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు స్థానం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన 26వ పబ్లిక్ మిగతా2లో...

## కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్

# శాసనసభాపక్షం భేటీ

**నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ**

**ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బిఆర్ఎస్ సిద్ధం**

**మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కెసిఆర్**



**హైదరాబాద్, డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల మిగతా2లో...

# ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

**అప్రమత్తంగా ఉండాల్సిందే**


**ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జన్నార్**



**హైదరాబాద్,డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** ఏపీకే ఫైల్స్, ఓటీపీ, బ్యాంక్ ట్రాన్సిషన్ పై అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బయట రాష్ట్రాల్లో ఉండి నిందితులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వేరొక స్టేట్స్ లో ఉన్న నిందితుల్ని గుర్తించడం, డబ్బును రికవరీ చేయడం కష్టంగా మారింది. మిగతా2లో...

# పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

**16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం**



**హైదరాబాద్,డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్ఠానం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ఇటీవలి ఫలితాలపై పోస్ట్మార్టమ్ నిర్వహించారు. రెబల్స్‌ను సమన్వయం చేయలేని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్ అసహనంమిగతా2లో...

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# పశ్చిమబెంగాల్లో మహా జంగిల్ రాజ్

(మొదటి పేజీ తరువాయి)

నాడు జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఫోనులో ప్రధాని మాట్లాడుతూ, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడుతుందని చెప్పారు. అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్రాన్ని ఏలుతున్నాయని ఆరోపించారు. 'వాళ్లు బీజేపీని ఎంత గట్టిగానైనా వ్యతిరేకించనీయండి. కానీ పశ్చిమబెంగాల్ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారో నాకయితే అర్థం కావడం లేదు. మీరు మోదీని వ్యతిరేకించండి, కానీ ప్రజల సంతోషాన్ని అడ్డుకోకండి. ప్రజల హక్కులను కాలరాయకండి. వారి కలలను చెల్లాచెదురు చేసే పాపానికి ఒడికట్టకండి. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వమని పశ్చిమబెంగాల్ ప్రజలకు ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాను' అని మోదీ విజ్ఞప్తి చేశారు. కాగా, వాతావరణ ప్రతికూలత కారణంగా మోదీ హెలికాప్టర్ తహెర్‌పూర్‌లో దిగలేకపోయింది. దీంతో ఆయన కోల్‌కతా విమానాశ్రయానికి తిరిగి వెళ్లిపోయారు. పశ్చిమబెంగాల్‌లోని నదియా జిల్లా రణఘాట్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. వీటిలో రూ.3,200 కోట్లతో నిర్మించనున్న రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు కోల్‌కతాను సిలిగురితో అనుసంధానిస్తూ సుమారు రెండు గంటల ప్రయాణ సమయం ఆదా చేస్తాయని పీఎంఓ తెలిపింది. ఈ ప్రాజెక్టులతో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం కావడంతో పాటు పర్యాటకం కూడా పెరుగుతుందని పేర్కొంది.

# ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు డౌటే...

(మొదటి పేజీ తరువాయి)

వివరించారు. బీఆర్ఎస్ హయాంలో ్గ÷నాన్స్ కమిషన్ ద్వారా రూపాయి వస్తే.. మరో రూపాయి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. గ్రామ పంచాయతీలకు పథకాలను ఆపే శక్తి ఎవరికీ లేదని స్పష్టం చేశారు. తాండూర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే దమ్ము లేదని కేటీఆర్ విమర్శించారు. మాకే నిధులు ఇవ్వడం లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే డైరెక్ట్‌గా చెప్పిండని గుర్తుచేశారు. నిధులు ఇవ్వాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే వరల్డ్ బ్యాంకుకు లేఖ రాసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న చోట అభివృద్ధి అనేది ఉండదని అన్నారు. కేసీఆర్ హయాంలో డంపింగ్ యార్డ్‌లు, ప్లలె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల 21 జాతీయ పంచాయతీ అవార్డులను తెలంగాణ సాధించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు గెలవడం సులభం.. కానీ పంచాయతీ ఎన్నికల్లో గెలవడమే కష్టమని కేటీఆర్ తెలిపారు. ఈ రెండేళ్లు మనకు కష్టంగా ఉంటుందని కొత్తగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో అన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. షాపుల యూరియా ఇవ్వనోడు.. యాప్‌ల యూరియా ఇస్తాడంట అని ఎద్దేవా చేశారు. 2014 నాటికి తెలంగాణ అప్పు రూ.72 వేల కోట్లుగా ఉందని తెలిపారు. 2023 నాటికి తెలంగాణ అప్పు రూ.మూడున్నర లక్షల కోట్లు అయ్యిందని అన్నారు. అంటే.. బీఆర్ఎస్ హయాంలో రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేశారని వివరించారు. అంటే కేసీఆర్ చేసిన మొత్తం అప్పు రూ.2.80 లక్షల కోట్లే అని తెలిపారు. అదే రేవంత్ రెడ్డి అప్పు తెచ్చి ఏంచేసిండో చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ తెలిపారు. తాండూరులో ఉండే 36 వార్డుల్లో ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలని అన్నారు.తాండూరు నియోజకవర్గం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వారిని సన్మానించారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ ప్రోగ్రెస్ ఉండదు.. రెండేళ్లు మనకు కష్టాలు తప్పవు అని సెటైర్లు వేశారు. అయితే, కారు గుర్తు ఉండి, కేసీఆర్ గుర్తుకు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి అని కేటీఆర్ తెలిపారు. రెండేళ్లు బీఆర్ఎస్ కు పరీక్ష కాలం.. కాంగ్రెస్ వాళ్లు ఏమైనా అంటే తలదించుకుని వెళ్లండి, రెండు అడుగులు వెనక్కు వెళ్లండి అని సూచించారు. పంచాయతీలకు డబ్బులు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వస్తాయి, ఎవరి ప్రమేయం ఉండదన్నారు. బీఆర్ఎస్ సర్పంచులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే అంటున్నారు.. ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఇలా అన్నింటి జాబితా పంచాయతీల్లో పెట్టాల్సిందే.. సర్పంచులు, పంచాయతీల చేతిలోనే ఉంటుంది.. నిధులు రావడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెప్తున్నారు.. కాంగ్రెస్ చేతిలో మోసపోని వారంటూ ఎవరూ లేరు, అందరూ బాధపడుతున్నారు.. జనవరి, ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు వస్తాయని అంటున్నారు.. ఇప్పటి నుంచే సిద్ధం కావాలి.. గ్రామీణ ప్రాంతాల వారికి మున్సిపల్ ఎన్నికల బాధ్యతలు అప్పగించండి అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.

# కెసిఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ అధినేత రానున్నారు.కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు. తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం మరో ప్రజా ఉద్యమంపై మాజీ సీఎం దిశానిర్దేశర చేయనున్నారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశం తర్వాత కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందనేది బీఆర్ఎస్ వాదన. నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. రాష్టాం÷-ర నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా నోరు మెదపటం లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ సమాజం ముందు దోషిగా నిలబెడతామని బీఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ప్రక్షాళనలపైనా కేసీఆర్ దృష్టి సారించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. చాలా రోజుల తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు రానుండటంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

## ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం

## ఆధారాలు రాబల్లే యత్నాల్లో అధికారులు




**హైదరాబాద్,డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ వేగం పెంచింది. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కొత్త ప్రత్యేక దర్యాప్తు బృందం ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు శనివారం నుంచి కీలక విచారణను ప్రారంభించారు. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరో వారం రోజుల పాటు సుప్రీం కోర్టు పొడిగించింది. ఇందులో భాగంగా ప్రభాకర్ రావును పోలీసులు మళ్లీ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేపట్టనున్నారు.వారం రోజుల విచారణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన కీలక ఆధారాలు, మరికొందరి పాత్రపై స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ పీఎస్‌లో ప్రస్తుతం ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసును సమగ్రంగా పరిశీలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సిట్‌ను నియమించగా.. ఆ బృందంతో శుక్రవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసు పురోగతి, విచారణ విధానం, సాంకేతిక అంశాలు, ఆధారాల సేకరణ వంటి పలు కీలక విషయాలపై సిట్ అధికారులకు సీపీ స్పష్టమైన దిశానిర్దేశర చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం ఉదయం నుంచే పలువురు సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విచారణ ప్రారంభించారు. అధికారులు ఈ వారం రోజుల పాటు ప్రభాకర్ రావును నిరంతరంగా ప్రశ్నించనున్నారు. సిట్ విచారణను సమర్థవంతంగా నిర్వహించేందుకు బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక రూమ్‌ను కేటాయించారు. అక్కడే కస్టోడియల్ విచారణ జరగనుంది. ప్రభాకర్ రావును ఈ నెల 25వ తేదీ వరకు కస్టడీలో ఉంచి విచారించేందుకు సుప్రీంకోర్టు అనుమతి లభించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన ఇతర నిందితులను కూడా సిట్ అధికారులు పిలిపించి, ప్రభాకర్ రావు ఎదుటే ప్రశ్నిస్తున్నారు. గతంలో వారు ఇచ్చిన స్టేట్‌మెంట్లు, సాంకేతిక ఆధారాలు, డేటా విశ్లేషణ ఆధారంగా ప్రభాకర్ రావును సమగ్రంగా విచారిస్తున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా భావిస్తున్న ప్రణీత్ రావుతో కలిపి కూడా ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణలు, ఆదేశాలు, అమలైన విధానం, రాజకీయ నేతలు, ఇతరుల ఫోన్ల ట్యాపింగ్ అంశాలపై స్పష్టత కోసం అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సరిగా పనిచేయని 16 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పుబట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు. తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది.

మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. 31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి.

ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది.
3,502 స్థానాల్లో భారాస గెలుపొందింది. భాజపా 688 స్థానాలు పొందగా... ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు.
అయితే తమకు పట్టున్న కొన్ని చోట్ల స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈక్రమంలోనే దానికి బాధ్యులైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులతో సమావేశం నిర్వహించింది.

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

గాంధీ ఓ వీడియో మెసేజ్ రిలీజ్ చేశారు.సరిగ్గా 20 ఏళ్ల క్రితం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంటు ఏకాభిప్రాయంతో ఆమోదించిన విషయాన్ని సోనియా గాంధీ గుర్తుచేశారు. అదో విప్లవాత్మకమైన అడుగు అని.. అత్యంత పేదలు, అణగారినవారి జీవితాలకు ఆ పథకం ఉపాధి మార్గంగా నిలిచిందన్నారు. వలసలు ఆగిపోవడమే కాకుండా, ఉపాధికి హామీ దక్కిందన్నారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు అనుగుణంగా తీసుకొచ్చిన ఆ పథకాన్ని మోదీ ప్రభుత్వం అణచివేసిందని ఆరోపించారు.గడిచిన 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం.. మహాత్ముడి పేరును తొలగించడమేగాక పథకం స్వరూపాన్నే మార్చిందని సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎలాంటి చర్చ లేకుండా, ఎవరినీ సంప్రదించకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా చట్టాన్ని మార్చివేయడం దారుణమని అన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడేందుకు లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

# విశాఖలో వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ

**విశాఖపట్నం,డిసెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**భారత మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ విశాఖపట్నంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. వాజ్‌పేయ్ దార్శనికతను కొనియాడారు.

# ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సైబర్ మోసాల కారణంగా హైదరాబాద్ ప్రజలు రోజుకు కోటి రూపాయలు నష్టపోతున్నారు. అలానే సైబర్ నేరగాళ్లు రెండు విధాలుగా నేరాలకు పాల్పడుతున్నారు. ఒకటి పెట్టుబడి పేరుతో మోసం చేస్తున్నారు.... రెండోవది డిజిటల్ అరెస్ట్ తో మోసం చేస్తున్నారని హెచ్చరించారు. డిజిటల్ అరెస్ట్ తో ఎక్కువగా వృద్ధులు, రిటైడ్ ఉద్యోగులు మోసపోతున్నారు. ప్రజలు సైబర్ కేటుగాళ్లు, వాళ్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏమైనా అనుమానాస్పద కాల్స్ వస్తే 1930 కి లేదా 100 కి కాల్ చేయాలన్నారు. రాబోయే పండుగలు సంక్రాంతి, క్రిస్మస్ సందర్భంగా సైబర్ నేరగాళ్లు ఆఫర్ల పేరుతో మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ఇక మధుర నగర్‌లో ట్రాఫిక్ సమస్యల నివారణకు త్వరలో చర్యలు కూడా తీసుకుంటాం. మధుర నగర్ పోలీస్ స్టేషన్ ను త్వరలోనే ప్రజలకి అనువుగా అందుబాటులో ఉండే ప్రాంతంలో ఏర్పాటు చేస్తాం' అని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పై కూడా సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో సిట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని, త్వరలో అన్ని వివరాలు తెలియజేస్తామని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో అన్ని వివరాలు సేకరిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి సిట్ కార్యాలయం విషయంలో ఆలోచన చేస్తున్నామని, ప్రస్తుతం జూబ్లీహిల్స్ పీఎస్ లోనే ఫోన్ ట్యాపింగ్ సంబంధించి విచారణ సాగుతుందని తెలిపారు. మరోవైపు ఐ బొమ్మ రవి కేసు గురించి అడిషనల్ సీపీ శ్రీనివాస్ పలు విషయాలను వెల్లడించారు. 'ఐ బొమ్మ రవి విచారణ జరుగుతుంది. సమాధానాలు చెప్పడంలేదని బయట ఊహాగానాలు వస్తున్నాయి. మా స్టైల్ లో మేము విచారణ చేస్తున్నాము. అతని నుండి సమాధానాలు రాబడుతున్నాం' అని ఆయన వెల్లడించారు.

# ఇతర మతాలను కించపరిస్తే శిక్షిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

భారీ మూల్యం చెల్లించి, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, గతంలో సోనియా గాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకొచ్చి పేదలకు భరోసా కల్పించారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈరోజు తెలంగాణలో తమ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, విద్య, వైద్యం లాంటి కీలక సేవలను ప్రభుత్వంతో సమానంగా క్రిస్టియన్ మిషనరీలు కూడా పేదలకు అందిస్తూ, సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవ, త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది.. ఆ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ఈ క్రాయక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ్గ÷నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు..

# ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరని అన్నారు. ఉద్యోగ నియామకాల జాప్యం యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని.. ముందస్తు ప్రణాళికతోనే వారిలో విశ్వాసం పెరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ పీఎస్సీ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని చెప్తూ కమిషన్ ఛైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు. పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని.. ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకూ ప్రతి దశ స్పష్టంగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజ్‌లు ప్రజాసేవ విలువలకు విరుద్ధమని.. వాటిని కట్టడి చేసేందుకు ఆధునిక భద్రతా వ్యవస్థలు, నైతిక శిక్షణ అవసరమని సూచించారు. రిజర్వేషన్లు సంఖ్యలకే కాదని, వాస్తవిక ఫలితాలు ఇవ్వాలంటూ డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం హాజరయ్యారు.

# హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి

(మొదటి పేజీ తరువాయి)

సర్వీస్ కమిషనర్ల ముగింపు సదస్సులో ఉప రాష్ట్రపతి పాల్గొనున్నారు. మరోవైపు శీతాకాల విడిది కోసం వచ్చిన రాష్ట్రపతి.. రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈరోజు గచ్చిబౌలిలో బ్రహ్మ కుమారిస్ శాంతి సర్వోవర్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క రాష్ట్రపతి ముర్ముకి ఘనస్వాగతం పలికారు. బ్రహ్మ కుమారిస్ 21వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటారు. కాగా, రెండ్రోజుల పర్యటన సందర్భంగా నేడు హైదరాబాద్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతి.. నేరుగా రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లనున్నారు. అక్కడ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సమావేశ ముగింపు సెషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. ఈ కార్యక్రమం రాజ్‌భవన్‌కి వెళ్లి రాత్రికి అక్కడే బస చేయనున్నారు. ఆదివారం ఉదయం శ్రీ రామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కన్హా శాంతి వనంలో నిర్వహించే వరల్డ్ మెడిటేషన్ డే కార్యక్రమానికి ఆయన హాజరవుతారు. అనంతరం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నేరుగా ఢిల్లీకి బయలుదేరుతారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పర్యటనల నేపథ్యంలో తెలంగాణ, హైదరాబాద్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని కష్ట పడి చదవాలి

## - సిఐ శ్రీనివాస రావు



**రాయపర్తి/డిసెంబర్ 20(జర్నలిస్ట్ వార్త):**విద్యార్ధులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని కష్ట పడి చదవాలని వర్ధన్నపేట సిఐ శ్రీనివాస రావు అన్నారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించి పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయినిగా రిత్విక, ఉపాధ్యాయులుగా ఐశ్వర్య ,రాకేష్ , ప్రతిక్, మనోజ్, విక్కి నాయక్, సాన్విని, సాకృతి, వర్షిత్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట సిఐ శ్రీనివాస రావు పాల్గొని మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని చదివి తాము చదివిన పాఠశాలతో పాటు విద్య నేర్పిన గురువులకు చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్దులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రాజేందర్,పాఠశాల ప్రిన్సిపల్ ఎనగందుల సంతోష్,పాఠశాల డైరెక్టర్లు కళ్యాణ్ గౌడ్, వేణు,ఉపాధ్యాయులు రాజు, సునీల్, సుమలత, శ్రీవాణి, పద్మ, చైతన్య, శైలజ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# సత్తుపల్లి లో ధ్యాన అవగాహన ప్రదర్శన.

**- ప్రతిరోజు ధ్యానం చేస్తామని ప్రతిజ్ఞ. - నేడు ప్రపంచ ధ్యాన దినోత్సవం.**

**- పాల్గొన్న ధ్యాన సంస్థలు, విద్యార్థులు, స్వచంద సంస్థలు.**






**సత్తుపల్లి/డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):**ప్రపంచ ధ్యాన దినోత్సవం (డిసెంబర్ 21) పురస్కరించుకొని శనివారం సత్తుపల్లి లో ఆధ్యాత్మిక సంస్థలు, విద్యాసంస్థలు, స్వచంద సంస్థలు ఆధ్వర్యంలో ధ్యాన అవగాహన ప్రదర్శన పెద్ద ఎత్తున జరిగింది. స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి పాత సెంటర్ వరకు ఈ ప్రదర్శన జరిగింది. అనంతరం ప్రపంచ ధ్యాన దినోత్సవ ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రతిరోజు ధ్యానం చేస్తానని, మనసు ప్రశాంతంగా, సానుకూలంగా ఉంచుతామని,భావోద్రేకాలను నియంత్రించుకుంటానని, శాంతి, సామరస్యం తో ఆరోగ్య కరమైన జీవితం గడిపేందుకు కృషిచేస్తానని ప్రతిజ్ఞ చేశారు.సప్తరుషి మార్క్ బా పిరమిడ్ ధ్యాన మందిరం, రామచంద్ర మిషన్, రామకృష్ణ యోగ సమితి, బ్రహ్మకుమారిస్, సత్య సాయి సేవ సమితి , సత్తుపల్లి లయన్స్ క్లబ్ తదితర ఆధ్యాత్మిక సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ధ్యానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం కోసం2024 సంవత్సరం నుంచి డిసెంబర్ 21 న ధ్యాన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం సత్తుపల్లిలో అవగాహన ప్రదర్శన జరిగింది. అనంతరం జరిగి సమావేశంలో ధ్యాన, ఆధ్యాత్మిక ప్రముకులు మాట్లాడుతూ...ధ్యానం మనసును శాంతింపజేసి, ఏకాగ్రతను పెంచుతుందని ,ఒత్తిడి తగ్గుతుందని,ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుఇదనీ పేర్కొన్నారు.నేడు గడిపాడు రోడ్లో గల పిరమిడ్ ధ్యాన మందిరంలో అన్ని ఆధ్యాత్మిక సంస్థల చే ధ్యాన కార్యక్రమాలు జరగనున్నట్లు పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి



**రాయపర్తి/డిసెంబర్ 20(జర్నలిస్ట్ వార్త):**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన పొనుగోటి బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం బాధిత కుటుంబాన్ని ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగు కుమార్ గౌడ్,పూస మధు,లేతాకుల రంగా రెడ్డి,ఐత రాంచందర్,ముద్రబోయిన సుధాకర్,ఎండీ అక్బర్,చందు మల్లేష్,కంది ప్రభాకర్,ఐత జంపి,ఎండీ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీకి గ్రామ పల్లెల్లో ఊపు వచ్చింది



**వేంసూర్/డిసెంబర్20 (జర్నలిస్ట్ వార్త):** మండలం పరిధిలో లింగపాలెం,భీమవరం, మర్లపాడు,లచ్చన్నగూడెం,అడసర్లపాడు గ్రామాల్లో తెలుగుదేశం బలపరిచిన వార్డు మెంబర్లు గా గెలుపొందారు ఆ పంచాయితీల్లో పార్టీకి ప్రాతినిధ్యం వహించే అవకాశం కలిగింది కేజీ మల్లెల,పల్లెవాడ పంచాయితీల్లో టీడీపీ సానుభూతిపరులు వార్డు మెంబరు గా గెలుపొందారు అదే విధంగా మండలంలో తెలుగుదేశం మద్దతుతో వేంసూర్ పంచాయితీ కాంగ్రెస్ అభ్యర్థి గెలవడం జరిగింది అదే విధంగా కందుకూరులో టీడీపీ మద్దతుతో బిఆర్ఎస్అభ్యర్థి సర్పంచ్ గా ,లచ్చన్నగూడం పంచాయితీలో టీడీపీ మద్దతుతో అభ్యర్థి సర్పంచ్ గా గెలుపొందారు మొత్తం మండలంలో అన్ని పంచాయితీల్లో టీడీపీ మద్దతుదారులు అక్కడ గెలుపొందిన అభ్యర్థులకు పూర్తి సహకారం అందించారు భవిష్యత్తులో టీడీపీ పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని పార్టీ నాయకులు బొంతు భాస్కరరావు ధీమా వ్యక్తంచేశారు

# జూదం, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు: సీఐ శ్రీహరి

**సత్తుపల్లి/డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** న్యూఇయర్, సంక్రాంతి వస్తున్న సందర్భంగా సత్తుపల్లి పరిసర ప్రాంతాలలో కోడిపందేం,పేకాట, ఇతర జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ శ్రీహరి హెచ్చరించారు. కోడిపందేలు గానీ కోడి కత్తులు కట్టినా శిబిరాలు నిర్వహించిన, బరులు పెట్టిన నిఘా చార్జి షీట్ ఓపెన్ చేసి బైండోవర్ చేస్తామన్నారు. అలాగే సెలవు కు ఇతర ఊరులకు వెళ్ళేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వెళ్ళేటప్పుడు తమ వెంట విలువైన వస్తువులు,బంగారం,వెండి, నగదు తమ వెంట తీసుకొని వెళ్ళాలని సూచించారు.



# సర్పంచ్ పెరిక. నాగేశ్వర రావు ని ఘనంగా సన్మానించిన టిడిపి యువ నాయకుడు హాఫీజ్ఎండి బాబు, హాఫీజ్



**తల్లాడ/డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా గెలిచిన పెరిక. నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) నీ ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ అన్నారు గూడెం నాయకులు ఎండిహాఫీజ్, ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీమాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి బాబు,,హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# 9వ వార్డ్ అభ్యర్థి గా విజయం సాధించిన రావూరి రవిప్రసాద్



**తల్లాడ/డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** ముద్దనూరు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీబలపరిచిన టీడీపీ అభ్యర్థి రావూరి రవి ప్రసాద్ విజయకేతనం ఎగురవేశారు. జరిగిన ఓట్ల లెక్కింపులో తన సమీప అభ్యర్థి పై 53ఓట్ల మెజార్టీ తో ఘనవిజయం సాధించారు. రావూరి రవిప్రసాద్ గెలుపుతో టీడీపీ, శ్రేణులు గ్రామం లో టపాసులు కాల్చి, స్వీట్స్ పంపిణి చేసి భారీ సంబురాలు జరుపుకున్నారు. 9వ వార్డ్ గెలుపుకై సహకరించిన గ్రామ ప్రజలకు, పెద్దలకు, కార్యకర్తలకు, మహిళలకు, యువతకు, బందు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఈ ఘన విజయానికి కారణమైన పార్టీ తరపున అహర్నిశలు శ్రమించి సహకరించిన మరియు ఒక్క ఫోన్ కాల్ తో దూర ప్రాంతాలనుండి వొచ్చి ఓటు వేసి 9వ వార్డ్ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సిఐ శ్రీనివాస రావు ను మర్యాదపూర్వకంగా కలసి సర్పంచ్




**రాయపర్తి/డిసెంబర్ 20(జర్నలిస్ట్ వార్త):** నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన మండలంలోని జేతురాం తండ గ్రామానికి చెందిన గుగులోత్ స్వప్నవిజయ్ శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో వర్ధన్నపేట సిఐ శ్రీనివాస రావు, ఎస్ఐ రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ రవి,మల్యాల సోమయ్య,తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం కు స్వాగతం అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు .

**ఫ్లెక్సీ తొలగింపుకు మున్సిపల్ సిబ్బంది, పోలీసుల ప్రయత్నం. అడ్డుకున్న బీఆర్ఎస్ నాయకులు**

**- అరెస్టు చేసిన పోలీసులు. ఘన్‌పూర్ గడ్డపై మళ్లీ వేడెక్కిన రాజకీయం**







**స్టేషన్ ఘన్ పూర్/డిసెంబర్ 20(జర్నలిస్ట్ వార్త):** గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి, అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం స్పీకర్ కు అఫిడవిట్ ద్వారా తాను బిఆర్ఎస్ లో ఉన్నానని కడియం శ్రీహరి తెలియచేశారు. దింతో స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ కేంద్రంలో శనివారం రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కింది. మా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియంకు స్వాగతం అంటూ బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ తీవ్ర వివాదా నికి దారి తీసింది. ఫ్లెక్సీని తొలగించేందుకు మున్సిపల్ సిబ్బంది, పోలీసులు రంగంలోకి దిగగా, ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్ లో ఉన్నానని ఒప్పుకున్న తర్వాత బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటే తప్పేమిటి అని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఫ్లెక్సీలు తీసివేయ కుండా గట్టిగా అడ్డుకున్నారు. ఫ్లెక్సీ తొలగింపును నిరసిస్తూ గులాబీ శ్రేణులు నినాదాలు చేయడంతో క్షణాల్లోనే పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. శాంతి భద్రతల దృష్ట్యా పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితి అదుపు తప్పకుండా చూసేందుకు బీఆర్ఎస్ నాయ కులను అరెస్ట్ చేశారు.అనంతరం మున్సిపల్ సిబ్బంది ఫ్లెక్సీలను తొలగించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పి టిసి మారపాక రవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆకుల కుమార్, తాటికొండ సురేష్ కుమార్, కనకం గణేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ మారిన తరువాత కూడా బీఆర్ఎస్ గుర్తింపు వాడటం సరికాదని, ఇది రాజకీయ నైతికతకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాల ను సహించబోమని, పార్టీ మారిన కడియం స్పష్టమైన రాజకీయ వైఖరితో ప్రజల ముందుకు రావాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ కార్యకర్తల కష్టంతో గెలిచి న కడియం శ్రీహరి అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీ లో చేరిన విషయాన్ని బహిరంగంగానే ప్రకటించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే తాజాగా తాను ఇంకా బీఆర్ఎస్లోనే ఉన్నానని స్పీకర్కు అఫిడవిట్ ఇవ్వడం రాజకీయంగా తప్పు దోవ పట్టించే చర్యగా వారు అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ కార్య క్రమాల్లో పాల్గొంటూనే తాను బీఆర్ఎస్లోనేఉన్నానని చెప్పడం సిగ్గు చేటని విమర్శించారు. దమ్ముంటే బహిరంగంగా బీఆర్ఎస్ కండువా కప్పు కుని నియోజకవర్గంలో తిర గాలని సవాల్ విసిరారు. మున్సిపల్ కమిషనర్ పార్టీ ఏజెంట్లా వ్యవహరిస్తూ ఫ్లెక్సీ తొలగించారని ఆరోపిం చారు. అధికారులు రాజకీయాలకు దూరంగా ఉండి, స్థానిక సమస్య లపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇకపై ఇలాంటి చర్యలు కొనసాగితే తెలంగాణ ఉద్యమాన్ని తలపించే రీతిలో గ్రామ గ్రామాన కడియంను అడ్డుకుం టామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు చల్లా చందర్ రెడ్డి, పొన్నం రంజిత్, రాజు, గుండె మల్లేష్, బంగ్లా శ్రీనివాస్,కుంభం కుమారస్వామి, ఆకా రపు అశోక్, పెసరు సారయ్య హీరాసింగ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మ మోహన అవార్డు అందుకున్న శ్రీనివాస్ రెడ్డి




**రాయపర్తి/డిసెంబర్ 20(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన బుల్లితెర పెద్ద పండుగ అవార్డు ప్రదానోత్సవంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేతుల మీదుగా పద్మ మోహన అవార్డును అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సినీ హీరో సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ గ్యాస్ మేనేజర్ ఇష్టారాజ్యం...?

**బుకింగ్ చేసినా అందని సిలిండర్లు..**

**పదిహేను రోజులుగా ఎదురుచూపులు.**

**అధిక ధరలకు అక్రమ విక్రయాలు..**

**వినియోగదారుల ఆవేదన.**








**నర్సంపేట/డిసెంబర్ 20(జర్నలిస్ట్ వార్త):**నిత్యావసర వస్తువైన గ్యాస్ పంపిణీలో నర్సంపేట డివిజన్ లోని స్థానిక ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ తీరు వివాదాస్పదంగా మారింది. మేనేజర్ నిర్లక్ష్యం, సిబ్బంది అక్రమాలతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 15 రోజుల క్రితం బుక్ చేసుకున్న సిలిండర్లు ఇప్పటికీ చేరకపోవడంతో సామాన్యులు వంట వండుకోవడానికి అష్టకష్టాలు పడుతున్నారు.స్పందించని మేనేజర్.. గ్యాస్ పంపిణీలో జరుగుతున్న ఆలస్యంపై వివరణ కోరేందుకు కార్యాలయానికి వెళ్తే మేనేజర్ అక్కడ ఉండటం లేదని వినియోగదారులు వాపోతున్నారు. పోనీ ఫోన్ ద్వారా సంప్రదిద్దామన్నా ఆయన స్పందించకపోవడంతో తమ బాధ ఎవరికి చెప్పుకోవాలో తెలియక కనెక్షన్ దారులు ఆందోళన చెందుతున్నారు. గంటల తరబడి వేచి చూసినా ఫలితం ఉండటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అక్రమ మార్గంలో సిలిండర్లు! ఒకరికి రావాల్సిన గ్యాస్ సిలిండర్లను మరొకరికి మళ్లించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణ వినియోగదారులకు 'స్టాక్ లేదు' అని చెబుతూనే, ఎక్కువ మొత్తంలో డబ్బులు చెల్లించే వారికి మాత్రం గుట్టుచప్పుడు కాకుండా పంపిణీ చేస్తున్నారని తెలుస్తోంది. కొందరు సిబ్బంది కుమ్మక్కై ఈ విక్రయాలు జరుపుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.,గ్యాస్ బుక్ చేసి రెండు వారాలు దాటుతోంది. ఏజెన్సీ చుట్టూ తిరగలేక చస్తున్నాం. అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఈ అవకతవకలను అరికట్టాలి,అని స్థానిక వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మేనేజర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు వినియోగదారులు పౌర సరఫరాల శాఖ అధికారులను కోరుతున్నారు.

# కాంగ్రెస్ రుణం తీర్చుకున్న మాదిగలు

## రామ్మోహన్ రెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించిన మాదిగలు



**తల్లాడ/డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం ముద్దునూరు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన యర్రమల రామ్మోహన్ రెడ్డి గెలుపు కోసం మాదిగలు అహిర్నిశలు శ్రమించారాని, అందు నిమిత్తశీ రెండు పార్టీలు (బీఆర్ఎస్ రెబల్ కాంగ్రెస్) ఒక్కటై, కూటమిగా ఏర్పడి కాంగ్రెస్ ను ఓడించాలని ఎంత ప్రయత్నించినా కూడా ఓడించలేకపోయారని మాదిగ నాయకులు అన్నారు .కాంగ్రెస్ గెలుపులో గ్రామ మాదిగలు కీలక పాత్ర పోషించారని మాదిగా నాయకులు అన్నారు.30 సంవత్సరాల మాదిగల పోరాటానికి గుర్తుగా,కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టు నిర్ణయానికి కట్టుబడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి, అనేక విద్యా,ఉద్యోగ రంగాల్లో సీట్లు వచ్చే విధంగా మాదిగలకు సహకరించినందుకు కాంగ్రెస్ పార్టీకి ,రేవంత్ రెడ్డి కి, కృతజ్ఞతగా, రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా, మరీ ముఖ్యంగా ముద్దునూరు గ్రామ పంచాయతీ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం విశేషమైన కృషి చేశారని అన్నారు.భవిష్యత్తులో కూడా మాదిగల సంపూర్ణ మద్దతు, కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి గారి గెలుపు కు సహకరించిన మాదిగ ప్రజలకు, మాదిగ నాయకులకు, ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ.. 22వ తారీకు (సోమవారం) జరిగే భారీ విజయోత్సవ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు కోరారు.ఈ కార్యక్రమంలో కొరకొప్పు రామారావు ,విసనపెల్లి రామారావు, ఇరుకు వాసు, ఇనపనూరి సురేషు, ఇనపనూరి మల్లారావు ,కొరకొప్పు మల్లయ్యా, సంగేపు ప్రసాదు, సంగేపు సంజీవరావు, ఈ .లక్ష్మణరావు ఇనపనూరు దని బాబు, ఈ.ప్రభాకర్, ఈ.అభినవ్, ఈ.ప్రవీణ్,ఈ స్వామి, ఈ. గోవర్ధన్, ఈ. నవీన్, తదితరులు వున్నారు

# 1వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ఆధ్వర్యంలో

# తాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళలు

## మున్సిపల్ కార్యాలయం నందు నిరసన కార్యక్రమం






**నర్సంపేట/డిసెంబర్20 ( జర్నలిస్ట్ వార్త):**గత 20 రోజులుగా 1వ వార్డులో మంచి నీరు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. 1వ వార్డు మాజీ కౌన్సిలర్ మున్సిపల్ అధికారులకు విషయాని తెలియజేసినమున్సిపల్ అధికారులు సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించకపోవడంతో..నేడు మున్సిపల్ కార్యాలయం నందు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ గత సంవత్సరం నుండి పలుచోట్ల మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీలు ఉన్నాయని మరియు కొన్ని ఇళ్లకు మిషన్ భగీరథ పైప్లైన్ కనెక్షన్స్ ఇవ్వలేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పైప్ లైన్ లీకేజ్ మరమ్మతులు చేయాలని,ఇళ్లల్లోకి పైప్లైన్ కనెక్షన్స్ లేని వారికి కొత్త కనెక్షన్ ఇచ్చి,ట్రయల్ రన్ చేయాలని కోరడం జరిగిందని అన్నారు.. కానీ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో మిషన్ భగీరథ పైప్లైన్ మరమ్మతులు చేయకుండా. పాత నల్ల నీరు పైప్ లైన్ బంద్ చేసి..మిషన్ భగీరథ నల్ల నీళ్ల విడిచిపెట్టగా..నీళు వృధాగా రోడ్లపైనే పోవడం జరుగుతుందని & నీళ్ల ఇళ్లల్లోకి రావడం లేదని అన్నారు..ఈ విషయాన్ని మున్సిపల్ ఏఈ కి అసిస్టెంట్ ఏ ఈ దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వీధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ మిషన్ భగీరథ పథకాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో విఫలమయ్యారని అన్నారు..అదే విధంగా నర్సంపేట పట్టణ అభివృద్ధికై మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. టి యు ఎఫ్ ఐ డి సి నుండి 42కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని వారి కులదైవమైన వీరబ్రహ్మేంద్రస్వామి మీద ప్రమాణం చేస్తూ 42 కోట్లలో 1వ వార్డుకు 1 కోటి 80 లక్షల రూపాయలు పెద్ది సుదర్శన్ రెడ్డి కేటాయించడం జరిగింది ఆనాడే మున్సిపల్ లో తీర్మానమై టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కావడం జరిగిందని..1వ వార్డ్ సంబంధించిన పనుల టెండర్ పైసలు కూడా తానే చెల్లించడం జరిగిందని అన్నారుకానీ ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి 1వ వార్డు నుండి 9వ వార్డు వరకు టెండర్ అయి ఉన్న పనులను రద్దు చేశారని..ఎందుకు రద్దు చేయవలసిందో సమాధానం చెప్పాలని కోరారు.రాజకీయ కుట్రతో రద్దు చేసిన పనులను..త్వరలో రీటెండర్ వేసి పనులు ప్రారంభించాలని..లేనియెడల ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తెలిపారు..ఇట్టి కార్యక్రమంలో ఎండి అబ్దుల్ పాషా, దంచనాదుల సతీష్, కూరపాటి క్రిస్టఫర్,సంకినేని హనుమంతరావు, దంచనాదుల రాజు,మొగిలిచర్ల లక్ష్మి, భూక్య మంజుల, భూక్య సునీత, జాటోత్ విజయ,నల్లబెల్లి మంజుల, లౌడియ విజయ,ఎండి గౌస్య బేగం,ఎండి కౌసర్,ఎండి హసీనా,ఎండి జరీనా, ఎండి సాజియా,ఎండి నూర్, జాటోత్ రమేష్,ఎండి సర్వర్, బోడ శివరామకృష్ణ , శ్రీ పెల్లి రమా, మల్యాల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో టిడిపి విజేతలకు ఘన సన్మానం





**ఖమ్మంబ్యూరో/డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ తరపున నిలిచి గెలిచిన అభ్యర్థులను ఆహ్వానించి సన్మాన కార్యక్రమం ఖమ్మం కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు బక్కని నరసింహులు హాజరై విజేతులకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు, అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయమని రాష్ట్ర పార్టీ నిర్ణయించక పోయినప్పటికీ స్వతహాగా నిలబడి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 8 సర్పంచులు అనేక వార్డు మెంబర్లు ఉప సర్పంచులు గెలుచుకొని ఘన విజయం సాధించిన టిడిపి నాయకులకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు, అలాగే జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలలో కూడా పోటీ చేసి విజయ దుందుభి మోగించాలని పార్టీ పూర్వ వైభవాన్ని చూడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాయకులు కాపా కృష్ణమోహన్, కొండబాల కర్ణాకర్, కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, వనమా వాసు, చెరుకూరి చలపతిరావు, కాట్రం స్వామి, చేకూరి శేఖర్ బాబు, మల్లెపాటి అప్పారావు, సరికొండ శ్రీనివాసరాజు, మొక్క కృష్ణార్జున, కొమ్మినేని సత్యనారాయణ, రవి,,నర పోగు ప్రసాద్ బాబు,రాజ రాజేశ్వరి జిల్లా, మండల, గ్రామ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ని సత్కరించిన హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు



**తల్లాడ/డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం, కలకొడిమ గ్రామ సర్పంచ్ తాత సుమతీ భాయి ని గ్రామంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు ఘనంగా శాలువా, పూల మాలలతో సత్కరించారు.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సి పి యం. పార్టీ బలపరచిన అభ్యర్థి తాత సుమతి భాయి అఖండ మెజారిటీ తో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం, మణి ల స్వగ్రామం కలకొడిమ అయినందున ఆ గ్రామం వెళ్ళి నూతనంగా ఎన్నికైన సుమతి భాయి దంపతులు తాత భాస్కరరావు, సుమతి భాయి లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుమతి భాయి మాట్లాడుతూహ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మన గ్రామానికి చెందినవాడై మానవ హక్కులను పలు వేదికలలో ప్రచారం చేస్తున్నాడు. మమ్మల్ని సత్కరించిన హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుచున్నాము,హ్యూమన్ రైట్స్ సొసైటీ కి మా సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటాయని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ జాతీయ మహిళా వింగ్ అధ్యక్షురాలు ఆదూరి మణి, తల్లాడ మండల అధ్యక్షులు ఆదూరి బాబు, ఆదూరి రవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు బీసీ విద్యుత్ ఉద్యోగులు.

## ఎన్పిడిసిఎల్ (కంపెనీ) కార్యదర్శి నీలారాపు రాజేందర్





**స్టేషన్ ఘన్ పూర్/ డిసెంబర్ 20(జర్నలిస్ట్ వార్త)** :క్రమశిక్షణకు మారుపేరు బీసీ విద్యుత్ ఉద్యోగులనిఎన్పిడిసిఎల్ (కంపెనీ) కార్యదర్శి నీలారాపు రాజేందర్ అన్నారు.స్టేషన్ ఘనపూర్ డివిజన్ ఈమధ్య కాలంలో విద్యుత్ శాఖలో (ఎస్ఏఓ) సీనియర్ అకౌంట్ ఆఫీసర్ గా పదోన్నతిపొందిన బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం టిజిఎన్పిడిసిఎల్ కంపెనీకార్యదర్శి నీలారపురాజేందర్ ని శుక్రవారం హన్మకొండలోని ఒక సమావేశ వేదికపై స్టేషన్ ఘనపూర్ నూతన అధ్యక్ష,ఉపాధ్యక్షులు డివిజ న్ కార్యవర్గ సభ్యులను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా ఎన్పిడిసిఎల్ కంపెనీ కార్యదర్శి నీలారపు రాజేందర్ మాట్లాడుతూ విద్యుత్ సౌంస్థలోని బీసీ ఉద్యోగులు క్రమశిక్షణకు మారుపేరుగాఉంటూ ఐక్యతను చూపుతూ,ఆప్యాయ తను చాటుతూ తమ హక్కులను పొందుతున్నారని చెప్పారు. సౌంస్థలో 60శాతం కంటే ఎక్కువ ఉన్న బీసీ ఉద్యోగుల న్యాయమైన హక్కులను కాపాడటానికి టిజిఎన్పిడిసిఎల్ కంపెనీఅధ్యక్షుడు నాగెల్లిసధానందం డిఈ తో కలిసి పనిచేస్తానని చెప్పారు.సౌంస్థలో ని ఆపరేషన్ అండ్ మెంటనెన్స్ సిబ్బందితోపాటు, కింది స్థాయి ఉద్యోగులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న పదోన్నతి ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని, యాజమాన్యం సానుకూలంగా ఉందని అన్నారు.బీసీ ఉద్యోగుల న్యాయమైన సమస్యల సాధన కోసం న్యాయస్థానంలో వాదనలు జరుగుతున్నాయని, త్వర లో విజయం సాధిస్తామని న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకముందని తెలిపారు. పదోన్నతి పొందిన సంద ర్భంగా తననుకలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క రికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ముఖ్య నాయకులు స్టేట్ జాయింట్ సెక్రటరీ రంగు సత్యనారా యణ,ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ నాగబెల్లి ప్రసాద్,వరంగల్ జిల్లా ప్రసిడెంట్ మార్త సర్వేశ్వర్,ఏఓ సంతోష్,హన్మకొండ జిల్లా సెక్రటరీ చంద్రమౌళి, సీనియ ర్ నాయకులు మధుకర్,కృష్ణ,జనగాంజిల్లా కోశాధికారి పగిడిముంతల శంకర్,స్టేషన్ ఘనపూర్ డివిజన్ అధ్య క్ష,కార్యదర్శులు మొహమ్మద్ అన్వర్ పాషా, వాసం శ్రీధర్, వర్కింగ్ ప్రసిడెంట్ నహీం,సందీప్,ఉపాధ్యక్షుడు సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెట్ల నిర్మాణాన్ని పరిశీలించిన దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు





**స్టేషన్ ఘన్ పూర్/డిసెంబర్ 20(జర్నలిస్ట్ వార్త):** చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానం గుట్ట పై వెలసిన స్వామి వారు వెలసిన వరకు నిర్మించిన మెట్ల నిర్మాణ పనుల ను దేవాలయం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు మాట్లాడుతూ గత 40 సంవత్స రాలుగా భక్తుల చిరకాల కోరిక అయినా స్వామివారు వెలసిన గుట్టపైవరకు మెట్లనిర్మాణం కావాలని భక్తులు కోరిన సందర్భంగా 580 మెట్లను నిర్మించటం జరిగింది అని త్వరలోనే పనులుపూర్తిచేసి ప్రారంభించడం జరు గుతుందని తెలిపారు. దాతల సహకారంతో ఆలయా న్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్ర మంలో కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న, జూని యర్ అసిస్టెంట్ కే మోహన్, ప్రధాన అర్చకుడు బ్రాహ్మ ణపల్లి రవీందర్ శర్మ,అర్చకులు సౌమిత్రి రంగాచార్యు లు, కృష్ణమాచార్యులు, రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్, మహేష్, కృష్ణ ఆలయ ధర్మకర్తల మండలిసభ్యులు గోలి రాజశేఖర్, వేముల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వేంసూరు మండల బీఆర్ఎస్ సర్పంచ్‌లకు, వార్డు మెంబర్ అభినందన సభ లో పాల్గొన్నసండ్ర





**వేంసూరు/డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త)** :వేంసూరు మండలాల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయాన్ని సాధించిన బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్‌లకు అభినందన సభను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఆయన శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో దాదాపు 15 గ్రామపంచాయతీల్లో తక్కువ తేడాతో ఓటమి ఎదురైనప్పటికీ, ప్రత్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికలను అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా మార్చారని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే ని పక్కన పెట్టి కొందరు నాయకులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడి ఓటర్లను భయపెట్టారని, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని ఆయన విమర్శించారు.అన్ని అడ్డంకులు ఎదురైనా బీఆర్ఎస్ శ్రేణులు ధైర్యంగా పోరాడి విజయాన్ని సాధించారని సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా 85 పంచాయతీల్లో పోటీ చేసి, 41 పంచాయతీల్లో బీఆర్ఎస్ విజయం సాధించిందని స్పష్టం చేశారు. గెలిచిన కొన్ని రెబల్స్ ను తమవాళ్ళు ‌గా చూపించడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు.గ్రామాల్లో జరుగుతున్న ప్రతి విషయం ప్రజలు గమనిస్తున్నారని, ఫ్యాక్షన్ రాజకీయాల మాదిరిగా పాలన సాగుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ప్రశ్నించారు.సర్పంచ్‌లందరూ రాజకీయాలకు అతీతంగా ప్రజల సేవకులుగా పనిచేయాలని సూచించారు. దేశంలోని 20 ఉత్తమ గ్రామపంచాయతీలలో 17 తెలంగాణకు రావడం మన గ్రామపాలన బలాన్ని చాటుతోందని అన్నారు. కానీ, గత రెండేళ్లుగా గ్రామపంచాయతీ వ్యవస్థ కుప్పకూలిపోయిందని, ఆ వ్యవస్థను మళ్లీ బలోపేతం చేయడం మన అందరి బాధ్యతగా పేర్కొన్నారు.ఈ పోరాట స్ఫూర్తితో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించాలనే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్, వార్డ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయంపై పోలీసుల దాడి..

## ముగ్గురు యువకుల అరెస్ట్



**ఐనవోలు /డిసెంబర్ 20 (జర్నలిస్ట్ వార్త)** :వనమాల కనపర్తి గ్రామంలో గంజాయి త్రాగడం, అమ్మకం జరుగుతున్నట్లు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు ఐనవోలు పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు.ఐనవోలు ఎస్ఐ పస్తం శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి చేపట్టిన ఈ దాడుల్లో వనమాల కనపర్తి గ్రామానికి చెందిన జన్ను అర్జున్ (23), రిపిక ప్రమోద్ కుమార్ (20), పోలిపాక కార్తీక్ (23) అనే ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 150 గ్రాముల ఎండు గంజాయిను స్వాధీనం చేసుకున్నారు.విచారణలో ఈ గంజాయిని మల్లక్పల్లి గ్రామానికి చెందిన శివ అనే వ్యక్తి విక్రయించినట్లు నిందితులు వెల్లడించినట్టు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై ఐనవోలు ఎస్ఐ పస్తం శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# సిఎన్ఎపిఎస్ ఒలింపియాడ్స్ లో సత్తుపల్లి నారాయణ విద్యార్థుల జైత్రయాత్ర !..

**సత్తుపల్లి/డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** భారతదేశ వ్యాప్తంగా జరిగిన సి ఎన్ఎపిఎస్-2025-26 ఫలితాల్లో సత్తుపల్లి నారాయణ విద్యార్థులు అద్భుత ప్రతిభతో ఆకట్టుకున్నారు. 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు నిర్వహించిన 'ఓ' సిరీస్ లో భాగంగా నిర్వహించిన రీజనల్ ఒలింపియార్ ఇన్ మ్యాథమ్యాటిక్స్ (ఆర్.ఓ.యం) లో స్థానిక సత్తుపల్లి నారాయణ స్కూల్ విద్యార్థులు మొదటి 50 లోపు ర్యాంకు లలో కనకం జ్యోషిత్,(256039) 34వ ర్యాంకు, మహమ్మద్ హనీషా నజ్రీన్(256010) 42 వ ర్యాంక్, 100 లోపు ర్యాంకు లలో పోవనశ్రీ (256027) 53 వ ర్యాంక్,మొత్తం మీద ముగ్గురు విద్యార్థులు 100లోపు స్థానం సాధించారు స్థానిక సత్తుపల్లి బ్రాంచ్ నుండి 142 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా వారిలో ముగ్గురు అత్యున్నత ర్యాంకులు సాధించటం ఎంతో గర్వకారణమని నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. స్థానిక నారాయణ స్కూల్ నుండి రికార్డు స్థాయిలో ముగ్గురు














విద్యార్థులు అర్హత సాధించారు. 'ఓ' సిరీస్ విభాగంలో మ్యాథ్స్ సబ్జెక్టుపై పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఫలితాల ద్వారా భారతదేశంలో నారాయణే నెం.1 అని మరోసారి నిరూపితమైందన్నారు. జాతీయస్థాయిలో విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం సినాప్స్ ఒలింపియాడ్స్ నిర్వహించే ఎగ్జామ్స్ ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఓ సిరీస్ విభాగంలో 3 పరీక్షలు, ఐ సిరీస్ విభాగంలో 5 పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఫలితాల ద్వారా సిఎన్ ఎపిఎస్ చరిత్రలోనే నారాయణ ఓ సువర్ణాధ్యాయం లిఖించిందని చెప్పటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదని నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ యనమాల రామ్మూర్తి పేర్కొన్నారు. స్కూల్ స్థాయి పోటీపరీక్షల్లో విజయం కోసం ప్రత్యేకంగా సిఓ స్పార్క్, ఒలింపియాడ్, ఈ-టెక్నో, మెడిస్పార్క్ వంటి ప్రోగ్రామ్స్ శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ ప్రోగ్రామ్స్ కోసం ప్రత్యేకంగా అత్యున్నత స్థాయి మెటీరియల్ రూపొందించామన్నారు. ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, విజయాలకై పాటుపడుతున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఏజీయం రాంకీ , ప్రిన్సిపాల్ యనమల రామ్మూర్తి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

# ఇనపరాతి గుట్టలపై నిశ్శబ్ద విధ్వంసం





సీనియర్ జర్నలిస్ట్ కొట్టే లెనిన్ సుధాకర్

**ధర్మసాగర్/డిసెంబర్ 20 (జర్నలిస్ట్ వార్త):** ఉదయం సూర్యుడు తలెత్తుతుండగా హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని.దేవునూరు ఇనపరాతి గుట్టలు పచ్చని చీర కప్పుకున్నట్టుగా దర్శనమిస్తాయి. ఎత్తైన ఇనుప రాతి గుట్టలపై చెట్లు గాలికి ఊగుతూ ప్రకృతికి జీవం పోస్తాయి. ఈ గుట్టలు కేవలం స్థానికులకే కాదు, మొత్తం పరిసర ప్రాంతానికి ఊపిరిలా నిలిచాయి. కానీ ఆ ఊపిరినే నెమ్మదిగా ఆపేస్తున్న నిశ్శబ్ద విధ్వంసం ఇక్కడ కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.ఇటీవలి కాలంలో ఇనపరాతి గుట్టలపై భారీ వృక్షాల తొలగింపు జోరుగా సాగుతోంది. రాత్రివేళల్లో చెట్ల నరికివేత జరుగుతుండటంతో పగలు గుట్టలపై ఖాళీ స్థలాలు దర్శనమిస్తున్నాయి. ఏళ్ల తరబడి పెరిగిన చెట్లు గంటల వ్యవధిలో నేలకొరిగిపోతుండటం ప్రకృతి ప్రేమికులను కలచివేస్తోంది.ఈ గుట్టలపై ఉన్న చెట్లు వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంచే కీలక పాత్ర పోషించేవి. చెట్లు తొలగించడంతో నేల ఎండిపోతూ మట్టి కోత మొదలైంది. వర్షం పడితే నీరు గుట్టల నుంచి వేగంగా జారిపోతుండటంతో దిగువ గ్రామాలపై దాని ప్రభావం పడుతోంది. బావులు, చెరువుల్లో నీటి మట్టం తగ్గే ప్రమాదం పెరుగుతోంది.ఇనపరాతి గుట్టలు పక్షులకు, చిన్న జంతువులకు ఆశ్రయంగా ఉన్నాయి. చెట్లు తొలగించడంతో అవి తమ నివాసాన్ని కోల్పోతున్నాయి. ఆహారం కోసం గ్రామాల వైపు రావడం వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇది మనిషిప్రకృతి మధ్య ఉన్న సమతుల్యత దెబ్బతింటోందని స్పష్టంగా చూపిస్తోంది.ఈ విధ్వంసం జరుగుతున్నా అటువైపు చూడని ఫారెస్ట్ అధికారులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అటవీ శాఖ పర్యవేక్షణ లోపమే దీనికి ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా చెట్లు నరుకుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం అనేక ప్రశ్నలను రేపుతోంది.పర్యావరణవేత్తలు ఈ పరిస్థితిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇది కేవలం చెట్ల తొలగింపే కాదు, భవిష్యత్తు నాశనమని హెచ్చరిస్తున్నారు. ఈ విధ్వంసం కొనసాగితే వాతావరణ మార్పులు వేగంగా పెరిగి ఉష్ణోగ్రతలు అధికమవుతాయని, కరవు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇనపరాతి గుట్టలు ఉంటేనే ఈ ప్రాంతానికి పచ్చదనం. ఆ గుట్టలు నశిస్తే జీవ వైవిధ్యం అంతమవుతుంది. అందుకే తక్షణమే చర్యలు తీసుకోవాలని పర్యావరణవేత్తలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా చెట్లు తొలగించిన వారిపై కేసులు నమోదు చేయాలని, గుట్టల పరిధిలో శాశ్వత గస్తీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇనపరాతి గుట్టలను రక్షిత అటవీ ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.పునరుద్ధరణ చర్యల్లో భాగంగా విస్తృత వృక్షారోపణ చేపట్టాలని, స్థానిక ప్రజలను భాగస్వాములుగా చేయాలని సూచిస్తున్నారు. ప్రకృతి సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అంటున్నారు.ప్రకృతి మనిషికి ఇచ్చిన వరం. దాన్ని నాశనం చేస్తే చివరికి నష్టపోయేది మనిషే. ఇనపరాతి గుట్టల పరిస్థితి అదే స్పష్టం చేస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే పరిస్థితి మరింత దిగజారుతుంది. భవిష్యత్ తరాలు పచ్చని గుట్టలను కేవలం కథల్లో మాత్రమే వినే పరిస్థితి రావచ్చు.అందుకే ఇదే మేల్కొనే సమయం.ఇనపరాతి గుట్టలను కాపాడుకోవడం అంటే మన నీటిని, గాలిని, భవిష్యత్తును కాపాడుకోవడమే.ప్రకృతిని రక్షిస్తేనే జీవితం సురక్షితం అవుతుంది

# ప్రతి నెల మొదటి ఆదివారం అంబేద్కర్‌కు దండ కార్యక్రమానికి శ్రీకారం

## -అంబేద్కర్ ఆలోచన విధానాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## -ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి



**హైదరాబాద్ బ్యూరో/డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టుతున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు పిడమర్తి రవి తెలిపారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని,జనవరి మొదటి ఆదివారం నుంచి ప్రతి నెల మొదటి ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు దండ వేయడం ద్వారా ఆయన సిద్ధాంతాలు, ఆలోచనలు ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ వాదులు ఎక్కడ ఉన్నా, వారి వారి ప్రాంతాల్లో స్వచ్ఛందంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.సమాజంలో సమానత్వం, న్యాయం, సామాజిక సమతా భావాలను పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పిడమర్తి రవి పేర్కొన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, ప్రజల నిత్య జీవితంలో అమలయ్యేలా చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా యువత, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు అంబేద్కర్ ఆలోచనలపై అవగాహన పెంచుకుని, సామాజిక మార్పుకు భాగస్వాములవ్వాలని ఆయన కోరారు. అంబేద్కర్ చూపిన రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో నాటాలని ఆయన అభిప్రాయపడ్డారు.జనవరి మొదటి వారంలో హైదరాబాద్ ట్యాంక్ బండ్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించనున్నట్లు పిడమర్తి రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ వాదులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీతో సంకటం

## గందరగోళంలో అమెరికాలో పనిచేస్తున్న ఉద్యోగులు -అమెరికాను వీడి వెళ్లొద్దని గూగుల్ అడ్వయిజరీ

**న్యూయార్క్,డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ ఇప్పుడ కలకలం సృష్టిస్తోంది. ఈ కారణంగా చాలామంది దరఖాస్తుదారుల వీసా అపాయింట్‌మెంట్లు 2026 అక్టోబరు నెలాఖరుకు వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ కొందరు ఉద్యోగులను హెచ్చరించింది. అమెరికాను వీడి బయటకువెళ్లొద్దని అడ్వైజరీ జారీ చేసినట్లు ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. అమెరికాకు తిరిగి రావడానికి వీసా స్టాంపింగ్ అవసరమయ్యే ఉద్యోగులు నెలలపాటు ఎదురుచూడాల్సి వస్తుందని గూగుల్ న్యాయనిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో యూఎస్ వీసాలపై ఉన్న సిబ్బంది అంతర్జాతీయ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈమేరకు యాజమాన్యం సిబ్బందికి మెయిల్ పంపింది. డిసెంబరు 15వ తేదీ నుంచి హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులకు సోషల్ వెట్టింగ్‌ను అమెరికా ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాంతో వీసా అపాయింట్‌మెంట్లలో జాప్యం ఎదురవుతోంది. ఎఫ్,జే,ఎం వంటి వీసాల పైనా ఈ ప్రభావం ఉంటుందని గూగుల్ నిపుణులు పేర్కొన్నారు.



ఇప్పటికే అమెరికా వెలుపల ఉన్నవారి విషయంలో మాత్రం ఎలాంటి సూచనలు చేయలేదు. కాగా.. కొత్త వెట్టింగ్ విధానం వల్ల వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది ఫిబ్రవరి–మార్చికి రీషెడ్యూల్ చేసినట్లు ఇటీవల అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రక్రియ మరింత ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. వీరి ఇంటర్వ్యూ తేదీలను ఇప్పుడు అక్టోబరు నెలకు వాయిదా వేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసేందుకు అదనపు సమయం పడుతోందని, అందువల్లే ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి గందరగోళంలో పడింది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు సాధించి.. ప్రయాణాల కోసం టికెట్లు బుక్ చేసుకున్నవారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో గూగుల్ అడ్వయిజరీ దీనిని సమర్థించేలా ఉంది. దీంతో వచ్చే ఏడాది వరకు ఉద్యోగులకు కష్టాలు తప్పేలా లేవు.

# జీరాంజీ బిల్లు వల్ల పేదలకు ఉపయోగం లేదు

## పాత పద్దతిలోనే ఉపాధి హామీ కొనసాగాలి -సిపిఎం నేత బివి రాఘవులు డిమాండ్

**విజయవాడడిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీరాంజీ బిల్లు వల్ల పేదలకు ఎటువంటి ఉపయోగమూ లేదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. గతంలో ఉన్న ఉపాధిహామీ చట్టాన్ని రద్దుచేసి కొత్తగా జీరాంజీ పథకాన్ని తీసుకొచ్చారని కేంద్ర ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించారు. దీనిలో కార్మికులకు గానీ, రాష్ట్రాలకు గానీ ఎటువంటి హక్కులూ లేవన్నారు. గతంలో కనీసం 100 రోజులు పని పేరుతో 50 రోజులన్నా కార్మికులకు ఉపాధి లభించేదని.. ఇప్పుడు కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఉండేలా చేశారని విమర్శించారు. ఉపాధి హామీ పథకం వ్యవసాయ పనులకు ఆటంకమని చెబుతున్నారని.. అలాంటిదేమీ లేదని అనేక నివేదికలు, పరిశోధనలు బయటపెట్టాయని రాఘవులు తెలిపారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల శ్రమను కార్పొరేట్లు దోచుకునేందుకు ఈ పథకం ఉపయోగపడుతుం దన్నారు. పథకంలో




నిధుల వాటా గతంలో కేంద్రానికి 90 శాతం రాష్ట్రానికి 10 శాతం వాటా ఉండేదని.. కానీ, ఇప్పుడు 60:40 శాతంగా మార్చి, రాష్ట్రాలపై భారం మోపుతున్నారని కేంద్ర ప్రభుత్వం తీరును ఎండగట్టారాయన. ఆకలిచావులు, వలసలు నివారించేందుకు ఉపయోగపడిన ఈ చట్టాన్ని రద్దు చేయడం వల్ల మళ్లీ ఆకలిచావులు పెరిగే ప్రమాదం ఉందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. పథకానికి నిధుల కేటాయింపు డిమాండ్‌ను బట్టి కాకుండా.. రాజకీయ అవసరాలకు తగిన విధంగా కేటాయించేలా నిబంధనలు రూపొందించారని రాఘవులు విమర్శించారు. గతంలో కేంద్రం ముందుగానే నిధులు ఇచ్చేదని.. ఇప్పుడు పనిచేసిన తరువాత బిల్లు ఇచ్చేలా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఉపాధి కల్పనలో ఆలస్యమయితే గతంలో కేంద్రమే పెనాల్టీ చెల్లించేదని.. ఇప్పుడు ఆ బాధ్యతను రాష్ట్రం మీదకు నెట్టేశారని వివరించారు. ఈ అంశంపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి మాట్లాడటం లేదని, ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ కూడా గట్టిగా ప్రశ్నించడం లేదని రాఘవులు విమర్శించారు. సెలక్టు కమిటీకి పంపించాలని చెప్పి వైసీపీ చేతులు ముడుచుకు కూర్చుందని.. ఈ రెండు పార్టీలు మోడీని చూసి భయపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు మోడీతో అనుసరిస్తున్న తీరువల్ల రాష్ట్రానికి తీవ్రనష్టం వాటిల్లుతుందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమకు అనువుగా ఉండేలా పారిశ్రామిక పాలసీని మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాఘవులు డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఇండస్ట్రియల్, ఎలక్ట్రానిక్స్ సిటీ నిర్మించాలన్నారు. అక్కడ పరిశ్రమలకు అనువైన వాతావరణం కూడా ఉందని చెప్పారు.

# గ్రామాల బలోపేతం లక్ష్యం కావాలి !

**డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ పంచాయితీ ఎన్నికలు ముగిసాయి. ఈ ఎన్నికలతోనే ఇంకా అయిపోలేదు. మున్ముందు మరోమారు ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు జరగాల్సి ఉంది. నిజానికి అన్నీ కలిపి ఒకే దఫాలో నిర్వహించి ఉంటే ఖర్చులు కలిసి వచ్చేవి. జమిలిగా నిర్వహించడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవచ్చు. కానీ అలా జరగడం ఏ పార్టీకి ఇష్టం లేదు. అలా జరిగివుంటే ఖాజానాపై భారం తగ్గేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి వరుస ఎన్నికలు జరపడం ఇష్టం. ఎన్నికలు జరిపి పాలకవర్గాలను ఎన్నిక చేయడం ముఖ్యం కాదు. ఎన్నికల్లో తమవారిని ఎన్నుకోవడం వీరికి ముఖ్యం. ఎవరు అధికారంలో ఉన్నా ఇదే చేస్తారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే చేసింది. అప్పుల్లో కూరుకు పోయిన రాష్ట్రం అప్పుల నుంచి బయటపే అవకాశాలను వదులు కుంటుందనడానికి ఇదో నిదర్శనం. ఒకే విడతలో ఎన్నికల నిర్వహణ వల్ల అటు ప్రజలకు, ఇటు అధికారులకు కలసి వచ్చేది. కానీ ఇప్పుడు మళ్లీ మండల, జడ్పీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మొత్తంగా ఇటీవలి పంచాయితీ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉన్నా ఓటేయడానికి భారీగా తరలి వచ్చారు. దీంతో దాదాపు కొన్నిచోట్ల 90శాతం కూడా ఓటింగ్ దాటింది. ప్రజలు కూడా తెలివి మీరారు. అందరి వద్దా డబ్బులు తీసుకుని వేయాల్సిన వారికి ఓటేశారు. నిలదీస్తే ఒట్లు పెట్టుకుని పక్కకు జరిగారు. మీకూ ఓటేశామని బాసలు చేశారు. కొందరు ఓటమిని తట్టుకోలేక తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని ఊరంతా తిరిగారు. ప్రజలు మాత్రం ఎవరి వద్ద డబ్బులు




తీసుకున్నా...తాము కోరుకున్న వారికే ఓటు వేసి తీర్పునిచ్చారు. అయితే అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండడంతో సహజంగానే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వారికే ఎక్కువ ఓట్లు పడ్డాయి. ఎక్కువమంది వారే గెలిచారు. రాష్ట్రంలో తాజాగా ముగిసిన మూడు దశల స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఫలితాలనే వెల్లడించాయి. ఇవి కేవలం రాజకీయ గెలుపోటముల లెక్కలుగానే చూడాలి. ఓ రకంగా చెప్పాలంటే పార్టీ, అభ్యర్థి, డబ్బులు ఈ మూడూ ఎన్నికల్లో ప్రభావితం చేశాయి. తెలంగాణ సామాన్య ప్రజాజీవన ప్రమాణంపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు అని చెప్పడానికి లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు పొందిన సర్పంచ్ అభ్యర్థులు సుమారు 7 వేల పంచాయతీల్లో విజయం సాధించడం ఇందుకు నిదర్శనం. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీల్లో డబ్బులు వెదజల్లారు. ఒక్కో గ్రామంలో 50లక్షల వరకు ఖర్చు పెట్టిన వారు ఉన్నారు. ఈ ప్రజా తీర్పు ఫలితాల్లోనే కాదు, ఎన్నికల ప్రక్రియలోనూ ప్రతిబింబించింది. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగవు. అయినా జనం డబ్బులకే ఓటేశారు. ఎందుకంటే ఎప్పుడూ లేని విధంగా గ్రామాల్లో కూడా సర్పంచ్ అభ్యర్థులు సొంత మేనిఫెస్టోనే ప్రచారం చేశారు. అయితే ఓటును సద్వినియోగం చేసుకోవాలన్న ప్రజాస్వామ్య ఆకాంక్ష ప్రజల్లో కనిపించింది. పార్టీ గుర్తులు లేకుండా జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏడు వేల పంచాయతీల్లో గెలవడం కారణంగా ఇక పంచాయితీలను బలోపేతం చేయడం ద్వారా ప్రజా తీర్పును గౌరవించాలి. పంచాయితీలు ఆర్థికంగా బలపడేలా చేయాలి. ప్రజలు పార్టీ గుర్తుకు కాదు, పాలనకు ఓటు వేశారు. స్థానిక సంస్థలు అధికార విస్తరణకు కాదు, ప్రజల స్వయం పాలనకు వేదికలని గుర్తించాలి. ఇకపోతే ఎన్నికల్లో అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. అది అధికార పార్టీకి ఎప్పుడూ అనుకూలంగా ఉంటుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తోన్న ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు కూడా ఓటర్లపై ప్రభావం చూపి ఉంటాయి. . ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్... వంటివి మహిళలను ప్రభావితం చేసే పథకాలు. అందువల్ల ఈ ఎన్నికల్లో మహిళలు అత్యదికంగా ఓటేశారు. గృహజ్యోతి, ఉద్యోగ భర్తీలు వంటి ప్రచారాలు కూడా కలసి వచ్చాయి. రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్ వంటివి అన్నదాతలో కొంత ధైర్యాన్ని నింపి ఉంటాయి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటివి కూడా ప్రభావం చూపాయి. రేషన్ బియ్యం అంటే ముక్కిన బియ్యం కాకుండా కిలో రూపాయికే సన్నబియ్యం ఇవ్వడం కూడా కలసి వచ్చింది. అయితే ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటానే హెచ్చుగా ఉన్నా, సామాన్య ప్రజలకు ఇది బోధపడదు. నిజానికి నీళ్లు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్‌తో ఏర్పడ్డ తెలంగాణ మరోమారు వంచనకు గురయ్యింది. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో పెరిగిన అప్పులు, పెండింగ్ ప్రాజెక్టులు... ఈ భారాన్ని నేటి ప్రభుత్వం మోస్తూనే ఉంది. అలాగని ఈ ప్రభుత్వం కూడా అప్పులు చేయకుండా మడికట్టుకుని కూర్చో లేదు. ఉచిత పథకాలను రద్దు చేస్తే ఎక్కడ ఉద్యోగం ఊడుతుందో అన్న భయంతో ఉచితాలకే పెద్దపీట వేస్తున్నారు. దీంతో అప్పుల భారం మరింత పెరుగుతూ పోతోంది. నేడు ప్రతి గ్రామం ప్రగతి పథంలో నడవాలంటే పంచాయితీలు బలపడాలి. పంచాయితీల్లో పన్నుల వసూళ్లపైనే కాకుండా స్వయం సమృద్ధి సాధించేలా పాలన సాగించాలి. గ్రామపాలనకు అర్థం మారాలి. సర్పంచ్‌లు కేంద్రంగా కార్యకలాపాలు సాగాలి. ధాన్యం సేకరణ మొదలు, నీటి సరఫరా, విద్యుత్ వినియోగం, ఉచిత విద్యుత్‌పై అజమాయిషీ వంటి అనేక విషయాలు గ్రామ సర్పంచ్‌లకు తెలిసేలా జరగాలి. అభివృద్ధి సంక్షేమంలో వారిని బాధ్యులను చేయడం ద్వారా గ్రామ స్వరాజ్యానికి పునాది వేయాలి.

# అమెరికా సిబ్బందిపై దాడికి ప్రతీకారం

## ఇస్లామిక్ టెర్రరిస్టులపై అమెరికాదాడి

**న్యూయార్క్,డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ స్థావరాలను అమెరికా టార్గెట్ చేసింది. ఆ స్థావరాలపై అమెరికా సైన్యం వైమానిక దాడలు చేసింది. ఇటీవల అమెరికా సిబ్బందిపై సిరియా దాడి చేసిన నేపథ్యంలో ప్రతీకార దాడులకు పాల్పడినట్లు ఓ అధికారి తెలిపారు. అనుమానిత ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు సిరియాలో ఉన్న అమెరికా సైనిక సిబ్బందిపై దాడి చేశారని, దానికి ప్రతీకారం తీర్చుకుంటామని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల వెల్లడించారు. ఐఎస్ఐఎస్ ఫైటర్లు, ఇన్‌ఫ్రాస్టక్చర్, ఆయుధ కేంద్రాలను టార్గెట్ చేసినట్లు అమెరికా డిఫెన్స్ మంత్రి పీట్ హెగ్‌సేత్ తెలిపారు. ఆపరేషన్ హాక్‌ఐలో భాగంగా ఆ దాడి జరిగినట్లు ఆయన చెప్పారు. ఇదేమీ యుద్ధం కాదు అని, ఇది కేవలం ప్రతీకారం మాత్రమే అని ఆయన అన్నారు. మా శత్రువులను వేటాడామని, వాళ్లను చంపేశామని అన్నారు. ఈ దాడుల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సెంట్రల్ సిరియాలో ఉన్న ఇస్లామిక్ స్టేట్‌కు చెందిన అనేక టార్గెట్లను ధ్వంసం చేసినట్లు ఇద్దరు అమెరికా అధికారులు పేర్కొన్నారు. సెంట్రల్ సిరియాలోని పల్మైరాలోఉన్న దళాలపై జరిపిన దాడుల్లో ఇద్దరు అమెరికా సైనికులు, ఓ ఇంటర్‌ప్రిటర్ మరణించారు. అమెరికా దళాలకు చెందిన సుమారు వెయ్యి మంది సైనికులు ఇంకా సిరియాలోనే ఉన్నారు.



---------

# తిరుమలలో అధ్యయనోత్సవాలు

**తిరుమల,డిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో 25 రోజుల పాటు అధ్యయనోత్సవాలు జరుగనున్నాయి. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు రంగనాయకుల మండపంలో అధ్యయనోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జియ్యంగార్లు గోష్ఠిగానం చేస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్‌లో ప్రజలు భాగం కావాలి

## స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా

**ఒంగోలుడిసెంబర్20(జర్నలిస్ట్ వార్త):** ::ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్‌లో ప్రజలంతా భాగస్వాములు కావాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సూచించారు. శనివారం పొన్నలూరులో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ పి. రాజబాబు పాల్గొన్నారు. గ్రామంలో రూ.65 లక్షల విలువైన రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని నిర్మించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించేందుకు ఏపీ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముస్తాబు కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో సీఎం చంద్రబాబు లాంఛనంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.



# రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికైన తాటికాయల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని

**ధర్మసాగర్/డిసెంబర్ 20(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో తాటికాయల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఆమంచ గీతిక శ్రీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.గ్రామానికి చెందిన ఆమంచ రమేష్ కుమార్తె అయిన గీతిక శ్రీ “మున్సిపల్ నీటి లీకేజీని స్వయంచాలకంగా గుర్తించే విధానం” అనే అంశంపై రూపొందించిన ప్రాజెక్ట్ జిల్లా స్థాయి న్యాయనిర్ణేతల ప్రశంసలు పొందింది. హనుమకొండలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్‌లో డిసెంబర్ 18 నుండి 20 వరకు నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఈ ప్రాజెక్ట్‌ను ప్రదర్శించగా, వినూత్న ఆలోచన, సామాజిక ప్రయోజనం, సాంకేతిక స్పష్టత అంశాల్లో అత్యుత్తమంగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ ప్రాజెక్ట్‌కు పి. దీప్తి (భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని), జి. ఉషారాణి (జీవ శాస్త్ర ఉపాధ్యాయిని) మార్గదర్శకులుగా వ్యవహరించారు. విద్యార్థిని ప్రతిభకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా మేరీతో పాటు సీనియర్ ఉపాధ్యాయులు డి. నవీన్ కుమార్, టి. వసుందర, పి. శ్రీనివాస్, బి. రాజు, ఎస్. ఇందిరాణి, ఎన్. కల్యాణ్, పిఎస్ హెచ్ఎం బి. వెంకటేశ్వరరెడ్డి, రాజు, హేమలత అభినందనలు తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ గీతిక శ్రీ మరింత మెరుగైన ప్రతిభ కనబరిచి పాఠశాల పేరు ప్రతిష్ఠలు నిలబెట్టాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

